



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

సోమవారం 5 జనవరి 2026 పేజీలు 10


# మొదలైన మున్సిపల్ ఎన్నికల వేడి



- అందరి చూపు రిజర్వేషన్‌లపైనే..
- రిజర్వేషన్‌లు తమకు అనుకూలంగా రావాలని గంపెడు ఆశలతో ఆశావాహులు
- ప్రభుత్వం త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం
- ఏర్పాట్ల నిమగ్నంలో వికారాబాద్ మున్సిపల్ అధికారులు
- నేడు వికారాబాద్ మున్సిపల్‌లో రాజకీయ నాయకులతో అధికారుల సమావేశం

వికారాబాద్, మేజర్ న్యూస్(జనవరి 04)៖ వికారాబాద్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల వేడి మొదలైంది. ప్రభుత్వం త్వరలో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటున్న తరుణంలో వికారాబాద్ మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. గత రెండు రోజుల క్రితం డ్రాఫ్ట్ ఓటర్ జాబితా కూడా మున్సిపల్ కార్యాలయంలో అందుబాటు లో ఉంచారు. ఏమైనా అభ్యాంతరాలు ఉంటే నేటి వరకు తెలుపాలని అధికారులు సూచించారు. నేడు రాజకీయ నాయకులతో ఎన్నికలపై సమావేశం కూడా ఏర్పాటు చేయనున్నారు. ఇలా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం ముమ్మర చర్యలు

మిగతా 2లో

## కరాటే చాంప్ విజేతగా..

- వివేకానంద హై స్కూల్ విద్యార్థిని మార యోధకు గోల్డ్ మెడలిస్టు

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 04) : మండలంలోని ఆరుట్ల గ్రామానికి చెందిన మార యోధ మంచాలలోని వివేకానంద హై స్కూల్‌లో ఆరవ తరగతి చదువుతుంది. నగరంలోని ఎల్‌బీ స్టేడియంలో జరిగిన అండర్10 కరాటే పోటీలో విజేతగా నిలిచి బంగారు పతకం సాధించింది. జాతీయ చాంపియన్ షిప్ -2026 పోటీల్లో విజేతగా నిలవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, పాఠశాల యాజమాన్యం ఆనందాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.



## రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి

2లో



మట్టి తరలింపుతో ఏర్పడ్డ గుంతలు

## మూడు చింతలపల్లి మండలంలో సెలవు దినాల్లో జోరుగా మట్టి దందా

2లో

## చేవెళ్ల మండల సర్పంచ్‌ల సంఘం ... అధ్యక్ష పీఠం ఎవరికో..?!

- రేసులో ముగ్గురు అభ్యర్థులు, ఇద్దరు బీసీ, ఒకరు ఓసీ
- పీఠం కోసం ఎవరికి వారే ముమ్మర ప్రయత్నాలు
- అధ్యక్ష పదవి ఎన్నికపై నెలకొన్న తీవ్ర ఉత్కంఠ
- ఎమ్మెల్యే ఆశీస్సులు ఉన్న వారికే పదవి దక్కే అవకాశాలు
- నేను సీనియర్‌ను నాకే ఇవ్వాలంటున్న రావులపల్లి సర్పంచ్ గోటూరి రామచంద్రయ్యగౌడ్
- ఇప్పటికే రాష్ట్ర స్థాయి పదవిలో.. గొల్లపల్లి సర్పంచ్ లోక శ్రీనివాస్‌గౌడ్
- ఆశలు పెట్టుకున్న చనువల్లి ఏక గ్రీవం సర్పంచ్ గుండన్నగారి ప్రభాకర్‌రెడ్డి
- ముగ్గురు మాట్లాడుకుని తన వద్దకు రావాలంటున్న ఎమ్మెల్యే యాదయ్య

2లో



# మొదలైన మున్సిపల్ ఎన్నికల వేడి

**మొదటిపేజీ తరువాయి...**
తీసుకుంటున్న తరుణంలో వికారాబాద్ పట్టణంలో రాజకీయం వేడెక్కింది. ఇన్నాళ్లు నిశబ్దంగా ఉన్న లీడర్లు ప్రస్తుతం పైరవీల పనిలో పడ్డారు. వివిధ వార్డులలో పోటీ చేసేందుకు ఆసక్తిగా ఉన్న ఆశావాహులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పార్టీ ముఖ్య నాయకులతో ప్రతి రోజు చర్చించుకుంటున్నారు. అధికార పార్టీగా కాంగ్రెస్ తన పట్టును నిలుపుకునే ఒదుకు ప్రయత్నిస్తుండగా, బీఆర్ఎస్ తిరిగి ఆధిపత్యం సాధించేందుకు వ్యూహాలు రచిస్తోంది. పట్టణంలోని 34 వార్డులకు గాను ఏ వార్డుకు ఏ రిజర్వేషన్ వస్తే ఎవ్వరిని బరిలో దింపాలని అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో పడ్డారు. టికెట్ల ఆశలో పలువురు నేతలు ఇప్పటికే పార్టీ ముఖ్యనాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ముఖ్యంగా కొన్ని వార్డుల్లో అధికారిక కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు, ముగ్గురు ఆశావాలు ఉండటంతో అంతర్గత విభేదాలు బయటపడుతున్నాయి.

**అందరి చూపు రిజర్వేషన్లపైనే..**
వికారాబాద్ మున్సిపల్లో అందరి చూపు రిజర్వేషన్లపైనే ఉంది. ఏ వార్డుకు ఏ రిజర్వేషన్ వస్తుందోనని ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గతంలో మూడు సార్లు చైర్మన్లుగా లంక పుష్పలతా రెడ్డి (జనరల్ మహిళా), సత్యనారాయణ (జనరల్), చిగుళ్లపల్లి మంజుల రమేష్( జనరల్ మహిళా) రిజర్వేషన్లు కేటాయించగా వరుసగా మూడు సార్లు జనరల్ రావడంతో ఇసారి రిజర్వేషన్లు మారే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు. వికారాబాద్లో ఏ రిజర్వేషన్ వచ్చినా చైర్మన్ సీటు కోసం గట్టి పోటీ ఉంటుందని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు చైర్మన్ రిజర్వేషన్ ఏది వస్తే దానికి అనుకూలంగా అభ్యర్థులను ఎంపిక చేసి సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఒకవేళ తమకు అనుకూలంగా రిజర్వేషన్ రాకపోతే వారి సన్నిహితులను గెలిపించుకోవాలని కొందరి నేతలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తానికి, అధికారిక ఎన్నికల ప్రకటనకు ముందే వికారాబాద్ మున్సిపాలిటీలో రాజకీయ వేడి మొదలైంది. అయితే ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నుండి కొందరు సీనియర్ లీడర్లు చైర్మన్సీటు పై కన్ను పడినట్లు సమాచారం. మున్ముందు వికారాబాద్లో రాజకీయ పరిణామాలు ఎలా ఉండబోతాయో వేచి చూడాల్సిందే.

## చేవెళ్ల మండల సర్పంచ్‌ల సంఘం..

# అధ్యక్ష పీఠం ఎవరికో..?!


రావులపల్లి సర్పంచ్ రామచంద్రయ్యగౌడ్


గొల్లపల్లి సర్పంచ్ లొంక శ్రీనివాస్‌గౌడ్


చనువల్లి సర్పంచ్ గుండన్నగారి ప్రభాకర్‌రెడ్డి

రంగారెడ్డి/చేవెళ్ల, మేజర్ న్యూస్ (జనవరి4) : జిల్లాలో గ్రామ సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసిన విషయం విధితమే. గ్రామ సర్పంచ్‌లుగా విజయం సాధించిన అభ్యర్థులు జిల్లా, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్ష పీఠాల కోసం ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఎన్నికలు నిర్వహించి కార్యవర్గాన్ని ప్రకటించుకున్నారు. జిల్లాలోని కొన్ని మండలాల్లో సర్పంచ్‌ల సంఘం కార్యవర్గ ఎన్నిక కూడా పూర్తి చేసుకున్నారు. ఇక చేవెళ్ల మండలంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్ష పదవి ఎన్నికపై తీవ్ర ఆసక్తి నెలకొంది. అధ్యక్ష పీఠం ఎవరికి దక్కుతుందనే చర్చ జోరుగా సాగుతుంది. మండల అధ్యక్ష పదవిపై తీవ్ర పోటీ నెలకొంది. ముగ్గురు సర్పంచ్‌లు అధ్యక్ష రేసులో ఉన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మండల అధ్యక్ష పీఠం కోసం పోటీ తీవ్రం కావడంతో ఎవరికి ఆపీఠం దక్కుతుందనే ఉత్కంఠ నెలకొంది. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆశీస్సులు ఉన్న అభ్యర్థికే అధ్యక్ష పదవి దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. రావులపల్లి సర్పంచ్‌గా గోటూరి రామచంద్రగౌడ్ 2001-06 వరకు సర్పంచ్‌గా కొనసాగారు. ఇటీవలే జరిగిన పంచాయతీ ఎన్నికల్లో రెండో సారి ఆయన సర్పంచ్‌గా విజయం సాధించారు. అప్పట్లో ఆయన సర్పంచ్‌ల సంఘం అధ్యక్ష పదవి వచ్చినట్టే వచ్చి కోల్పోయారు. తాను సీనియర్‌నని తనకు సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్ష పదవి ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. గొల్లపల్లి గ్రామ సర్పంచ్‌గా రెండో సారి గెలుపొందిన లొంక శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్ష పీఠాన్ని ఆశిస్తున్నాడు. ఇప్పటికే ఆయన రాష్ట్ర కార్యవర్గంలో కీలక పదవి దక్కడంతో మండల అధ్యక్ష పదవిని త్యాగం చేయాలని రావులపల్లి సర్పంచ్ గోటూరి రామచంద్రయ్యగౌడ్ కోరుతున్నాడు. ఇదిలా ఉండగా చనువల్లి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన గుండన్నగారి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్ష పదవిపై ఆశలు పెట్టుకున్నాడు. ప్రస్తుతం అధ్యక్ష పదవి కోసం త్రిముఖ పోటీ నెలకొంది. మండల అధ్యక్ష పదవి ఎవరిని వరించునో అనే విషయంపై ఉత్కంఠ రేపుతోంది. అధ్యక్ష పదవి పీఠం కోసం ఆశావహులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పదవిపై ఆశలు పెట్టుకున్న ఈ ముగ్గురు ఆదివారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య చెంతకు వెళ్లారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్ష పదవి తన కంటే తనకే ఇవ్వాలని ఎమ్మెల్యేను అభ్యర్థులు కోరడంతో ఆయన ఎవరికి చెప్పాలో తెలియక ఈ విషయంలో ముగ్గురు మాట్లాడుకుని తన వద్దకు రావాలని చెప్పారు. ఈ పంచాయతీ తేలేందుకు మరో రెండు రోజులు సమయం పట్టే అవకాశాలున్నాయి.

## మూడు చింతలపల్లి మండలంలో సెలవు దినాల్లో జోరుగా మట్టి దందా

- రెవెన్యూ- మైనింగ్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి: మండల ప్రజలు



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 04):** మూడు చింతలపల్లి మండలంలోని పలు గ్రామాల్లో సెలవు దినాలు వచ్చాయంటే చాలు రాత్రి వేళల్లో అక్రమ మట్టి దందా జోరుగా కొనసాగుతోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు విషయం తెలిసినా తగిన చర్యలు తీసుకోవడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ దందా వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోందని, కొన్ని చోట్ల ప్రభుత్వ, సీలింగ్ భూముల్లో సైతం గుట్టుచప్పుడు కాకుండా రాత్రి పూట మట్టి తరలింపులు సాగుతున్నాయని పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలో నూతన గోదాంలు, ఫ్యాక్టరీల అవసరాల పేరిట మట్టిని తరలిస్తూ అక్రమార్కులు భారీగా సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి.మండల పరిధిలోని నారాయణపూర్, లక్ష్మాపూర్, ఉద్దెమర్రి, కేశ్వాపూర్, లింగాపూర్ తాండ గ్రామాల్లోని అసైన్, ప్రైవేట్ భూముల నుంచి రాత్రి వేళల్లో జేసీబీల సహాయంతో భూములను తవ్వి, ఆ మట్టిని టిప్పర్ల ద్వారా వివిధ ప్రాంతాల్లోని గోదాములు, ఫ్యాక్టరీలకు తరలిస్తున్నట్లు సమాచారం. అక్రమ మట్టి దందా చేస్తున్నవారు ఒక ముఠాగా ఏర్పడి వ్యవస్థబద్ధంగా ఈ దందాను నడుపుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

**మట్టికి భారీగా డిమాండ్**
మూడు జేసీబీలు, ఆరు టిప్పర్లు అన్న చందంగా ప్రతిరోజూ రాత్రివేళ ఇదే అక్రమ మట్టి వ్యాపారం కొనసాగుతోందని స్థానికులు చెబుతున్నారు. ఒక్కో మట్టి టిప్పర్‌కు రూ.5 నుంచి రూ.6 వేల వరకు ధర పలకడంతో డిమాండ్ పెరిగిందని, దీనిని ఆసరాగా చేసుకుని అక్రమార్కులు రోజుకు వందల టిప్పర్ల మట్టిని ప్రభుత్వ భూముల నుంచి తరలించి విక్రయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

**పట్టించుకోని రెవెన్యూ- మైనింగ్ అధికారులు**
మండలంలోని పలు గ్రామాల్లో బహిరంగంగానే మట్టి తరలింపు జరుగుతున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ మట్టి దందా ముఠాకు పరోక్షంగా సహకారం అందిస్తూ క్రింది స్థాయి సంబంధిత రెవెన్యూ సిబ్బంది మామూలు తీసుకుంటున్నారనే ఆరోపణలూ చర్చనీయాంశంగా మారాయి. అధికారులు మాత్రం తమకు ఏమి తెలియనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**నూతన తహసీల్దార్ చర్యలు తీసుకోవాలి: మండల ప్రజలు**
ఇటీవల మూడు చింతలపల్లి మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మొహమ్మద్ గులాం ఇద్రిస్ అయినా అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుని మట్టి మాఫియాకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఈ అక్రమ దందా యథావిధిగా కొనసాగుతుందా? అన్నది వేచి చూడాల్సిందేనని వారు అభిప్రాయపడుతున్నారు.



## రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి

**మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 4):** మండలంలోని నాగిరెడ్డి పల్లి, పులిమక్క గ్రామల నుండి వేళ్లే దారి పూర్తిగా గుంతల ఏర్పాడి వాహనదారులకు అనేక ఇబ్బందులు పడుతున్నారని వేంటనే రోడ్డు పనులను పూర్తి చేయాలని బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు సిద్దోజు మాధవచారి అన్నారు. ఆదివారం ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఔటరు రింగ్ రోడ్డు నుండి 5కిలో మీటర్ల దూరంగా వున్న సంగిగూడ నుండి పులిమక్క ,నాగిరెడ్డి పల్లి ,నాగిరెడ్డి పల్లి నుండి గొల్లూరు నుండి అమీర్‌పేట్‌కు వెళ్ళలంటే రోడ్డు పూర్తిగా కంకర పరిచి ఉన్నందున్న వాహనదారు కిందపడి గాయాలపాలవుతున్నారని తెలిపారు.అధికారులకు అనేక మార్లు వినతి పత్రలు అందజేసిన ఏలాంటి స్పందన లేదని పేర్కొన్నారు. ఈ గ్రామల నుండి ప్రజలు, విద్యార్థులు, రైతు రోడ్డు పై నుండి వెళ్ళాలంటే భయంతో వేళ్ళివస్తున్నారని అన్నారు.ఇప్పటికైన అధికారులు స్పందించాలని సూచించారు.



# కురుమలు ఐక్యమత్యంతో ముందుకు సాగాలి

- మాజీ కార్పోరేటర్ కౌడే పోచయ్య కురుమ
- పీర్జాదిగూడ కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక



మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 04)ః కురుమలు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పీర్జాదిగూడ మాజీ కార్పొరేటర్ కౌడే పోచయ్య అన్నారు. ఆదివారం చండిశ్వరా కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘసభ్యుల ముఖ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. అనంతరం పీర్జాదిగూడ చండీశ్వర కురుమ సంఘం నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు కౌడే పోచయ్య కురుమ,అధ్యక్షులుగా మద్దూరి యాదగిరి కురుమ, ఉపాధ్యక్షులుగా గుత్తి శేఖర్ కురుమ,మాదారం మనోజ్ కురుమ, ప్రధాన కార్యదర్శిగా జోగు మల్లేష్ కురుమ, కోశాధికారి నోముల శ్రీనివాస్ కురుమ,సహాయ కార్యదర్శులుగా మద్దూరి చంద్ర శేఖర్ కురుమ,మంగ ఐలయ్యకురుమ లు ఎన్నికైన్నారు. ఈ సంధర్భంగా నూతన అధ్యక్షులు మద్దూరి యాదగిరి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పీర్జాదిగూడ కురుమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, సంఘం బలోపేతమే లక్ష్యంగా ముందుకు వెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లు బాలరాజు కురుమ,కృష్ణ మూర్తి కురుమ, నవీన్ కురుమ, ఏనుగు శ్రీశైలం కురుమ, వెంకటేష్ కురుమ,దయ్యాల శ్రీనివాస్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే మనం ఇచ్చే ఘన నివాళి

★ అంబేద్కర్, పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోదాం200వ జ్ఞాన మాల కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు వజ్రెష్ యాదవ్





కీసర,మేజర్ న్యూస్,(జనవరి 04):నవ భారత రాజ్య నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన మార్గంలో నడవడమే ఆయనకు మనం ఇచ్చే గొప్ప నివాళి అని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. ఆదివారం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని దమ్మాయిగూడ డివిజన్ 4 అర్జికే కాలనీలో మాల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 200వ జ్ఞాన మాల కార్యక్రమం వైభవంగా జరిగింది. మెడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ చైతన్యం, హక్కుల పరిరక్షణే అంబేద్కర్ చూపిన ప్రధాన మార్గాలని పేర్కొన్నారు. వాటిని ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన అంబేద్కర్ జయంతిని జరుపుకున్నట్టవుతుందని తెలిపారు. అనంతరం మాజీ చైర్మన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ జ్యోతిరావు పూలే ఆశయాల సాధన కోసం అందరం కలిసి ముందుకు తీసుకుపోదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైల్డ్ వెల్ఫేర్ సభ్యులు గోగుల సరిత,మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింహులు యాదవ్, దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పా రామారావు, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఈగ శ్వేత రాజు, కీసర గుట్ట ట్రస్టు బోర్డు సభ్యులు ప్రసాద్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లు నాను నాయక్, మంగళపురి వెంకటేష్ , భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, పాండాల యాదగిరి గౌడ్, సంజీవరెడ్డి, జాతీయ మాల మహానాడు సంఘం మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం, కీసర అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కర్రె గణేష్ , అర్జికే మాల సంఘం అధ్యక్షుడు యాటా రాజు, ప్రధాన కార్యదర్శి సానాది సాయి బాబా, పెద్దలు అబ్బులు, రాజేంద్ర ప్రసాద్, రూప చంద్రమౌళి, కాలనీ కమిటీ అధ్యక్షుడు రాములు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఈగ రాజు, మాల సంఘం సభ్యులు, కాలనీ పెద్దలు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం..

★ పుట్టాపహాడ్ సర్పంచ్ అంజిలయ్య, ఉపసర్పంచ్ లాల్ బహదూర్ శాస్త్రి



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 04)ః స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని పుట్టాపహాడ్ సర్పంచ్ అంజలయ్య, ఉప సర్పంచ్ లాల్ బహదూర్ శా అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ లో ఆదివారం మా శారద హాస్పిటల్ మరియు యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 200 మందికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు విష్ణు, శైలజ, శిరీష, బిక్షపతి, మారుతీ, నరసమ్మ, కృష్ణవేణి గ్రామస్తులు వీరారెడ్డి, హన్మయ్య, యూత్ అధ్యక్షుడు శ్రీను, కేశవులు, శ్రీకాంత్, జాను, నారాయణ రాథోడ్ తదితరులు ఉన్నారు.

# సంఘం బలోపేతం కోసం నవీన్ చేసిన ఎంతో కృషి మారువలేం

★ కీసరలో 204వ జ్ఞానమాల కార్యక్రమం విజయవంతం





కీసర, మేజర్ న్యూస్ (జనవరి 04)ః భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ ఆశయ సాధనకై అందరం సమిష్టిగా కృషి చేద్దామని కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవలు పేర్కొన్నారు. మండల అంబేద్కర్ సంఘంలో కీలకంగా పనిచేస్తూ ఆకాలంగా మరణించిన మొరుగు నవీన్ మొదటి వర్ధంతిని 204వ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా మండల కమిటీ నిర్వహించింది. ఆదివారం మండల అంబేద్కర్ సంఘం సభ్యులు, వివిధ పార్టీల నేతలు అంబేద్కర్ చౌరస్థకు విచ్చేసి మొరుగు నవీన్ చిత్రపటంకు నివాళులు సమర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధంను ప్రసంగంలో సభ్యులు పంచుకున్నారు. అంబేద్కర్ సంఘంలో మొరుగు నవీన్ పాత్ర ఎంతో కీలకమైనది కొనియాడారు. అనంతరం అంబేద్కర్ సంఘం నాయకులు నవీన్ కుటుంబంను పరామర్శించి మనోధైర్యం కల్పిస్తూ అంబేద్కర్ సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని భరోస కల్పించారు. కార్యక్రమంలో కీ.శే. మొరుగు నవీన్ సోదరుడు మొరుగు తిరుమల్ కుమార్, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గోరంటి ప్రవీణ్, పులిపాక తిరుపతి, బొల్లి మహేష్, కోశాధికారి రొండ్ల మహేష్, సంయుక్త కార్యదర్శులు సుమన్ బన్నీ, గంగి ఆంజనేయులు, కుర్రి పరమేష్, మంచాల మహేష్, ఎంకిరాల నర్సింగరావు, ముఖ్య సలహదారులు రొండ్ల కృష్ణ, చినింగని ఆనంద్ రావు, రాగుల రమేష్ ఎ ం ం ది రా జ్ , మంగళపురి వెంకటేష్, బీఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ కీసర అధ్యక్షుడు చినింగని బాల్ రాజ్, మాజీ వార్డు సభ్యులు శీలం మల్లేష్, మాజీ అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, 108 వైద్యులు చిత్రం రవి, అంబేద్కర్ సంఘం సభ్యులు పండుగ రాజలింగం ముదిరాజ్, ఎర్రోల సాయిలు, నర్సింగ్ టోనీ, తుడుం భరత్ కుమార్, మొరుగు వెంకటేష్, జాలిగం బాబు పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం : ఎస్ఐ పవన్ కుమార్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 04)ః రోడ్డు భద్రతా వారోత్సవాలను ఏటా నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నా కరణ్ కోట్ పోలీసులు ఆదివారం మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామ చివర్లలో ఎఎస్ఐ పవన్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనాలలోప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకె ళ్లాలని తెలిపారు .కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని అన్నారు వాహనదారులు ద్విచక్ర వాహనాలు నడిపిన వారు ఎలిమెంట్ తప్పనిసరిగా ధరించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నరేష్, కానిస్టేబుల్ శేఖర్, శేఖర్ పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

ప్రధానోపాధ్యాయులు నాగప్ప



తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 04)ః ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను జినుగుర్తి ఎంపీపీఎస్ పాఠశాలలో శనివారం ఘనంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాకు కృషిచేసిన మహానీయుడు కొనియాడారు సంఘ సంస్కర్తగా పూలే అందించిన సేవలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ దినోత్సవం నిర్వహించి మహిళలకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జయ శ్రీ భాగ్యశ్రీ సప్న కుమారి సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాను ప్రకాష్, నరసింహులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్యుమెంట్ పోయినది

నేను N. వేణుగోపాల్ యాదవ్ తండ్రి Late పాండురంగా రావు, R/o H. No. 3-110, నారపల్లి, పోచారం, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్ జిల్లా. ఎదులాబాద్ సర్వే నెంబర్లు 1088, 1115, 1116 లోని 150 గజాల ప్లాట్ కలదు. నేను 04-11-2025 నాడు హైదరాబాద్ నుంచి భద్రాచలం బస్సులో వెళుతుండగా నా ప్లాట్ ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 13217 / 2003 పోయినది. నా డాక్యుమెంట్ ఎవరికైన లభించినచో 9394256665 నంబర్ ను సంప్రదించగలరు.

# చేవెళ్ల మున్సిపల్ చైర్మెన్ రేసులో మంగలి బాల్‌రాజు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 4) : చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ వస్తే చైర్మెన్ రేసులో ఉంటానని చేవెళ్ల మండల పరిషత్ మాజీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు మంగలి బాల్‌రాజ్ వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. చేవెళ్ల మున్సిపాలిటీ చైర్మెన్ పదవి బీసీ రిజర్వేషన్ వస్తే తాను పోటీ చేస్తానని వెల్లడించారు. గత 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, మూడు సార్లు సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ పదవులు చేసిన అనుభవం ఉందన్నారు. ఎమ్మెల్యే సహకారంతో చేవెళ్ల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# కన్నుల పండువగా అయ్యప్ప మహాపడి పూజ

## -అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన కందవాడ





చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 4) : అయ్యప్ప నామస్మరణతో చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కందవాడ వార్డు మర్మోగింది. స్వామియే శరణమయ్యప్పా.... శరణం.... శరణం.... అయ్యప్పా అంటూ శరణు ఘోషతో మహాపడిపూజ ఘనంగా జరిగింది. ఆదివారం కందవాడ, నారాయణదాస్‌గూడ వార్డు శివారులో మాజీ ఎంపీటీసీ కావలి రవీందర్‌యాదవ్, యువనేత కుర్వ మల్లేష్ ఆధ్వర్యంలో గురుస్వాములు కె.హన్మంత్, శ్రీనివాస్‌యాదవ్, నారణ్‌సింగ్‌లు అయ్యప్ప పాటలు, భజన కార్యక్రమంతో అలరించారు. అయ్యప్ప పాటలకు మాల ధరించిన స్వాములు పాటలో లీనమై నృత్యాలు చేశారు. పదనతాంబడి(పద్దెనిమిది మెట్లకు పూజలు), పంచామృతాభిషేకం, అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈమహాపడిపూజలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర యువనేత పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మెన్‌లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మాలతికృష్ణారెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ బీఆర్ఎస్ మాజీ ఇంచార్జీ దేశమల్ల ఆంజనేయులు, డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మెన్ బేగరి నర్సింలు తదితరులు హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వాములు ఆశీర్వాదం తీసుకున్నారు యువనాయకులు కుర్వ మల్లేష్, మహాపడిపూజకు హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం గురుస్వామి పాండుయాదవ్ ఆధ్వర్యంలో శబరిమలై బయలుదేరిన అయ్యప్పస్వాములకు ఇరుముళ్లు కట్టి సాగనంపారు.

## బూర నర్సయ్య గౌడ్‌కు స్వాగతం పలికిన నోముల బీజేపీ నేతలు



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 04) : భువనగిరి మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్‌కు నోముల బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీజేపీ ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమానికి బూర నర్సయ్య గౌడ్ వెళుతున్న సందర్భంగా నోముల గ్రామం వద్ద ఉపసర్పంచ్ దండేట్కర్ దుర్గేష్, మండల ఉపాధ్యక్షులు సిద్దన్నగారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్‌ను శాలువతో సత్కరించారు. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ఉపసర్పంచ్‌గా ఎన్నికైన దండేట్కర్ దుర్గేష్‌ను బూర నర్సయ్య గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అద్యక్షుడు బత్తుల రామకృష్ణ రెడ్డి, నాయకులు మంగళారం యాదయ్య, సిద్దన్నగారి శ్రీకాంత్ రెడ్డి, దండు రమేష్, బీజేవైఎం మండల నాయకులు దండేట్కర్ విజయ్ ఉన్నారు.

# ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

▶▶ బల్సులపల్లితాండలో సేవాలాల్ మహారాజ్, హనుమాన్, తుల్జాభవానీ మాతా, లింగబసవేశ్వర ఆలయాల గడప ప్రతిష్టాపణోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ▶▶ సేవాలాల్ మహరాజ్ ఆలయ స్లాబ్ నిర్మాణానికి రూ. 8లక్షల విలువైన స్టీల్ విరాళంగా ప్రకటించిన సుంకిరెడ్డికి స్థానికుల కృతజ్ఞతలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 04): సమాజంలో శాంతి వెల్లివిరిసేందుకు దోహదం చేసే ఆధ్యాత్మికత పెంపు, దేవాలయాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో భక్తిభావాల పెంపుకు దోహదం చేసే ఆలయాల మరమ్మత్తులు, నిర్మాణాలకు తోడ్పాటునిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈమేరకు ఆదివారం తలకొండపల్లి మండలం బల్సులపల్లితాండలో సేవాలాల్ మహారాజ్, హనుమాన్, తుల్జాభవానీ మాతా, లింగబసవేశ్వర ఆలయాల గడప ప్రతిష్టాపణోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం నిర్మాణంలో ఉన్న సేవాలాల్ మహారాజ్, హనుమాన్, లింగబసవేశ్వరస్వామి, తుల్జాభవాని మాత ఆలయాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల్సులపల్లి తాండలో నాలుగు ఆలయాలను నిర్మించుకోవడం సంతోషకరమని, ఆలయాలఅభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ ఆలయ స్లాబ్ నిర్మాణానికి తనవంతుగా 8 లక్షల రూపాయల విలువైన స్టీల్ అందిస్తానని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా తాండవాసులంతా ఆనందం వ్యక్తం చేస్తూ ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాత్లావత్ విజయదాస్‌నాయక్, మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ దాస్‌నాయక్, అధ్యక్షులు కిషన్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్‌నాయక్, వస్య నాయక్, ప్రధాన కార్యదర్శి యాదగిరి, జాయింట్ సెక్రటరీ రమేష్, బాలకృష్ణ, కోశాధికారి రవి, కార్యనిర్వాహక సభ్యులు బాలు నాయక్, బధ్య నాయక్, సలహాదారులు దేవ్యా నాయక్, రాజేష్ నాయక్‌లతో పాటు తాండవాసులు, భక్తులు పాల్గొన్నారు.



# పేదింటి ఆడబిడ్డ వివాహానికి మాజీ జడ్‌పిటిసి రూ.21వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 04): కడ్తాల్ మండలం సాలార్‌పూర్ గ్రామానికి చెందిన సుల్తానా గఫూర్‌జానీ దంపతుల కుమార్తే కౌసర్ బేగం వివాహానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకున్న కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ పేదింటి ఆడబిడ్డ వివాహానికి 21వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు మేనమామ కానుకగా పట్టుచీరను అందజేసి మానవతను చాటారు. ఈమేరకు సాలార్‌పూర్ సర్పంచ్ ప్రియారమేష్, స్థానిక నాయకులతో కలిసి ఆదివారం సుల్తానా గఫూర్‌జానీ దంపతులను కలిసి ఇబ్బందులు అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన తన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 21వేల రూపాయల ఆర్థిక సహాయం, పట్టుచీరను అందజేశారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ ప్రియారమేష్ తనవంతుగా సుల్తానా గఫూర్‌జానీ దంపతులకు 21వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కౌసర్‌బేగం తల్లిదండ్రులు సుల్తానా గఫూర్ జానీ మాట్లాడుతూ కడ్తాల్ మండలం కేంద్రంలో మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్‌కు సాలార్‌పూర్ సర్పంచ్ ప్రియారమేష్‌లకు తమ బిడ్డ వివాహానికి సహాయం చేయాలని అడిగిన వెంటనే ఆర్థిక తోడ్పాటునిచ్చి ఆదుకున్నట్లు తెలిపారు. తమకు సహాయం చేసిన మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్, గ్రామ సర్పంచ్ ప్రియారమేష్‌లను ఈ సందర్భంగా సుల్తానా గఫూర్‌జానీ దంపతులు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాబా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాడు సాధించు అనే నినాదంతో పనిచేసే ఏకైక సంఘం కార్మిక సంక్షేమ సంఘం...

## కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్‌రావు.



ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్ (జనవరి 04 ) :పోరాడు సాధించు అనే నినాదంతో కార్మికుల సంక్షేమం కోసం పనిచేసే ఏకైక సంఘం కార్మిక సంక్షేమ సంఘం అని సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్‌రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని జిహెచ్ఆర్ ఫంక్షన్ హాల్లో కార్మిక సంక్షేమ సంఘం 2026క్యాలెండర్‌ను ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరై ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా పినపాక మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా కార్మికు హక్కులు, సంక్షేమంతోపాటు ప్రజల సమస్యలపై నిరంతరంగా పోరాటం చేస్తుందని అన్నారు. సామాజిక బాధ్యతతో ఎవరి అజమాయిషీలు లేకుండా పనిచేస్తున్నట్లు వివరించారు. రానున్న రోజుల్లో స్థానిక పరిశ్రమల్లో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో యాజమాన్యం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టేందుకు సమాయత్తం అవుదని తెలిపారు. ఇక్కడి యువతకు అవకాశాలు కల్పించేవరకు తమ పోరాటం ఉండబోతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక నాయకుడు రాఘువేంధర్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, భవన నిర్మాణ సంఘం రాష్ట్ర కార్యదర్శి రాంమూర్తి, నాయకులు భాస్కర్, కుమార్, రాజేష్, అంజయ్యయాదవ్, నర్సింలు, పవన్, సంతోష్‌కుమార్, నరేందర్, చంద్రా తదితరులు పాల్గొన్నారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 04):జిహెచ్ఎంసి శంషాబాద్ సర్కిల్ జల్ పల్లి డివిజన్ మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని, ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జల్ పల్లి డివిజన్ బిజెపి నాయకులు పేరమోని నరేష్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్రకు బయలుదేరుతున్న అయ్యప్ప స్వాములు, మామిడిపల్లి గ్రామ ప్రజలందరికీ ఆ మణికంఠుని అపార ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా అయ్యప్ప స్వామిని వేడుకున్నారు.

## శ్రీ గిరి వేంకటేశ్వరస్వామి దేవాలయ కమిటీ నూతన ఛైర్మన్‌గా మెట్టు బాల్ రెడ్డి ప్రమాణస్వీకారం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 04): ఘట్‌కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్ శ్రీ గిరి వేంకటేశ్వరస్వామి దేవాలయం సమితి కమిటీ ఛైర్మన్‌గా మెట్టు బాల్ రెడ్డి శనివారం సాయంత్రం ఘనంగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాలకమండలి సభ్యులతో కలిసి ఆయన బాధ్యతలు స్వీకరించారు. దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో కాలనీవాసులు, పుర ప్రముఖులు మెట్టు బాల్ రెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ కార్యక్రమం ఆలయ పరిసరాలను ఆధ్యాత్మిక వాతావరణంతో నింపింది. ప్రమాణస్వీకారం అనంతరం నూతన ఛైర్మన్ మెట్టు బాల్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీ గిరి వేంకటేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధి కోసం అందరినీ కలుపుకుని ముందుకు సాగుతామని తెలిపారు. ఆలయ అభివృద్ధి పనులతో పాటు భక్తుల్లో భక్తిభావం మరింత పెంపొందేలా పాలకమండలి సభ్యులందరూ సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు. దేవాలయంలో నిత్య పూజలు, దైవ నామస్మరణ కార్యక్రమాలను క్రమబద్ధంగా నిర్వహిస్తూ ఆలయ వైభవాన్ని పెంపొందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన ఛైర్మన్‌కు అభినందనలు తెలిపారు.



## గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తి నింపిన శ్రీ రంగవరం క్రికెట్ లీగ్
### శ్రీ రంగవరం బుల్స్ విజేత



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 04): ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రంగవరం గ్రామంలో నిర్వహించిన శ్రీ రంగవరం క్రికెట్ లీగ్ 2025 (సీజన్– 5) ఉత్సాహంగా ముగిసింది. గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తి, ఐక్యతను పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో ఆరు జట్లు పాల్గొని నువ్వా నేనా అన్నట్లు పోటీపడ్డాయి.ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో శ్రీ రంగవరం బుల్స్ జట్టు, శ్రీ రంగవరం వార్మ్ వారియర్స్ జట్టుతో తలపడగా, ఉత్కంఠభరితంగా సాగిన పోరులో శ్రీ రంగవరం బుల్స్ విజేతగా నిలిచింది. మ్యాచ్‌ను వీక్షించేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. విజేతలకు మేడ్చల్ సీఐ సత్యనారాయణ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆటల్లో గెలుపోటములు సహజమని, క్రీడల ద్వారా యువతలో సమన్వయం, నాయకత్వం, సమిష్టితత్వం వంటి విలువలు పెరుగుతాయని తెలిపారు. క్రమశిక్షణతో క్రీడల్లో పాల్గొంటూ జీవితంలో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ క్రికెట్ లీగ్‌ను బీబీసీఎస్ కార్యనిర్వాహకులు ఎనగళ్ల చంద్రశేఖర్ గౌడ్ సమర్థంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీడిపల్లి భూపాల్, జి.కృష్ణ, మాజీ సర్పంచులు పోచయ్య, సురేందర్, ఎం.నరసింహ, దేవేందర్ రెడ్డి, భానుచందర్, రమేష్ (పోలీస్), నరేష్, కొండల్ రెడ్డి తదితరులు హాజరై ఆటగాళ్లను అభినందించారు.

## అంబేద్కర్ విగ్రహం అపవిత్రం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- చూపుడు వేలు ధ్వంసంపై అంబేద్కర్ సంఘం ఆగ్రహం
- నిరాహార దీక్ష నిమ్మరసం అందించి నిరాహార దీక్ష విరమింపజేసిన సామల సందీప్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 04): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అపవిత్రం చేయడం ప్రజాస్వామ్యంపై దాడితో సమానమని అంబేద్కర్ సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. అంబేద్కర్ విగ్రహం చూపుడు వేలును ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మోటుపల్లి ప్రదీప్ డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ పరిధిలోని ఎంఎస్ఆర్ నగర్ (వీకర్ సెక్షన్ కాలనీ)లో ఉన్న అంబేద్కర్ విగ్రహం చూపుడు వేలును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటనకు నిరసనగా, ఆదివారం అంబేద్కర్ విగ్రహం ముందు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు కాలనీ వాసులు, వివిధ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మోటుపల్లి ప్రదీప్ మాట్లాడుతూ... అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం ద్వారా సామాజిక సమానత్వం, రాజ్యాంగ విలువలను అవమానించినట్లేనని అన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ నిరాహార దీక్షకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎస్.వై.ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ ఘటనను ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం దీక్షలో పాల్గొన్న వారికి నిమ్మరసం అందించి నిరాహార దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి గ్యార పవన్, మాజీ ఉపసర్పంచ్ మోటుపల్లి పాండు, నాయకులు మోటుపల్లి వెంకటేష్, గ్యార ఉపేందర్, గ్యార పెంటయ్య, గ్యార శ్రీరాములు, పంగ అయోధ్య, ఎర్ర రవి, కందికంటి పరమేష్, మోటుపల్లి రాకేష్, మోటుపల్లి సిద్ధు, కానుగంటి అవినాష్, వివిధ పార్టీల నాయకులు నర్సింహా రెడ్డి, అంజన్ గౌడ్, షబ్బీర్ ఖాన్, లక్ష్మన్ నాయక్, గ్యార గోవర్ధన్, ముత్యాలు, విజయ్ కుమార్, బండారి సాయి, ప్రణయ్, రవి, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## పండగ ఆనందం ప్రమాదంగా మారకూడదు

★ చైనా మాంజ విక్రయాలపై పోలీసుల హెచ్చరిక



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 04): సంక్రాంతి పండగ సమీపిస్తున్న వేళ పతంగుల విక్రయాలు ఊపందుకోవడంతో పాటు నిషేధిత చైనా మాంజ వినియోగం పెరిగే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పతంగుల విక్రయ షాపులన్నింటిలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ప్రజల ప్రాణభద్రతే లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. తనిఖీల సందర్భంగా మేడ్చల్ సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ, మనుషులు, పక్షులు, జంతువులకు తీవ్ర హాని కలిగించే చైనా మాంజ విక్రయాలు పూర్తిగా నిషేధితమని స్పష్టం చేశారు. నైలాన్, సింథటిక్ దారానికి గాజు, ప్లాస్టిక్ వంటి పదార్థాలు పూతగా వేసి తయారు చేసే ఈ దారం అత్యంత ప్రమాదకరమైందని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి ఈ దారం మెడకు లేదా శరీరానికి చుట్టుకొని ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తిన ఘటనలు గతంలో చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు.చైనా మాంజను విక్రయించినా, నిల్వ ఉంచినా, వినియోగించినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. పండగ ఆనందం విషాదంగా మారకుండా వ్యాపారులు చట్టాన్ని తప్పనిసరిగా పాటించాలని, ప్రజలు కూడా నిషేధిత దారాల వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు.అలాగే చైనా మాంజ విక్రయాలపై ఎక్కడైనా సమాచారం లభిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, నిబంధనల ఉల్లంఘనకు ఎలాంటి ఉపేక్ష ఉండదని మేడ్చల్ పోలీసులు స్పష్టంచేశారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకెళ్తాం

★ ఎంసీ పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్

శామీర్ పేట,మేజర్ న్యూస్(జనవరి 04): అందరి సహకారంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకెళ్తామని మూడు చింతలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పూర్తిస్థాయి నూతన కమిటీని, అనుబంధ సంఘాలకు సంబంధించిన అధ్యక్షులను డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రకటించారని ఆదివారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపాలిటీ ఉపాధ్యక్షులుగా పూరెల్లి నర్సారెడ్డి(కొల్తూర్), గుర్రం బస్వా రెడ్డి ( నారాయణపూర్), నర్సింగరావు గౌడ్(పొన్నాల), మర్యాల వీరేషం గుప్తా(లక్ష్మాపూర్),తడిసిన వీరా రెడ్డి (జగన్ గూడ), మహమ్మద్ జాఫర్ (జగన్ గూడ), ప్రధాన కార్యదర్శిలుగా బండి జగన్నాథం (లక్ష్మాపూర్), కమ్మరి బాలకృష్ణ (కొల్తూర్), రామిడి శశిధర్ రెడ్డి (నాగిశెట్టిపల్లి), కార్యదర్శులుగా బుచ్చిరెడ్డి (కేశవరం), కీసరి నర్సిములు (లక్ష్మాపూర్), వంగ భూపాల్ రెడ్డి (మూడు చింతలపల్లి), తుంకి వెంకటేష్ (ఉద్దె మర్రి), స్పోక్ పర్సన్ గా రవీందర్, ట్రెజరీ గా బుద్ధి సదానందం, కిసాన్ సెల్ అధ్యక్షునిగా వంగ దామోదర్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా జయల పాండు, బీసీ సెల్ అధ్యక్షులుగా గుండ్లపల్లి శ్రీకాంత్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా దాసరి నాగేశ్వర్, ఎస్టీ సెల్ అధ్యక్షులుగా శ్రీకాంత్ నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా మహమ్మద్ యూసఫ్, సేవాదళ్ అధ్యక్షులుగా భానుచందర్ రెడ్డి లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## శబరికి బయలుదేరిన చిర్యాల్ స్వాములు



కీసర, మేజర్ న్యూస్ (జనవరి 04): మాలలు ధరించిన అయ్యప్ప స్వాములు ఆదివారం చిర్యాల్ నుండి శబరికిమల బయరుదేరారు. కీసర డివిజన్ పరిధిలోని చిర్యాల్ ఆంజనేయ స్వామి ఆలయంలో వేణుగోపాల్ రెడ్డి గురుస్వామి, వెంకటేష్ గురుస్వామి, మల్లారెడ్డి గురు స్వామి, రమేష్ గురుస్వామి, పాపిరెడ్డి 18వ పడి గురుస్వామి శైలేందర్ అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమంలో వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో ఇరుముడిలు కట్టుకొని శబరిమలకి బయలుదేరాను. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల వేణుగోపాల్, మాజీ ఎంపిటిసి కూరం సంగీత రాము పలువురు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని కలిసిన సర్పంచులు



మోమిన్ పెట్ మేజర్ న్యూస్ (జనవరి 04): నూతనంగా ఎన్నికైన సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశరుమోమిన్ పేట మండల పరిధిలో ని నూతనంగా ఎన్నికైన టేకులపల్లి గ్రామ సర్పంచ్ బండ విష్ణువర్ధన్ రెడ్డి, ఎన్కతల గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్ లను వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మోమినిపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబి త ఇంద్రారెడ్డి నివాసంలో వారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాల్సిన అవసరం ప్రతి నాయకుని పై కార్యకర్తపై ఉందని ఆమె అన్నారు. ప్రతి కార్యకర్త సమన్వయంతో సైనికుల పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప మాల ధరించిన చిన్నారి శరణ్య ఇరుముడి కట్టుకొని తండ్రి సందీప్ గౌడ్ తో కలిసి శబరిమల యాత్రకు వెళుతున్న చిన్నారి. జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 04):

## ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డిని సత్కరించిన సర్పంచ్‌లు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 04): కడ్తాల్ మండలం గాన్గుమర్లతాండ సర్పంచ్ బాణావత్ సేవ్యనాయక్; రేఖ్యతాండ సర్పంచ్ పాత్లావత్ లక్ష్మీనాయక్‌లు ఆదివారం ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమనగల్లు ఐక్యతా కార్యాలయంలో వారు సుంకిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామపంచాయతిల వార్డుసభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



# పల్లెలకు వచ్చే నిధులు కేంద్రానివే

- భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్
- నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు సన్మానం



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 04) : గ్రామాల అభివృద్ధికి నిధులు కేంద్రం నుంచే వస్తున్నాయని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో బీజేపీ బలం పెరిగిందన్నారు. గ్రామాలకు నిధులు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వం అయితే రాష్ట్ర ప్రభుత్వం తామే ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటూ పబ్బం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు బీజేపీపై ఉంచిన విశ్వాసమే ఈ ఎన్నికల విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. గ్రామాల అభివృద్దే దేశాభివృద్ధికి పునాది అని అన్నారు. గ్రామాల్లో ప్రజలకు ఎలప్పుడూ అందుబాటులో ఉంటూ, సేవాభావంతో పనిచేస్తే రాబోయే రోజుల్లో బీజేపీని మరింత బలోపేతం చేయవచ్చనే విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విజయం ఆరంభం మాత్రమేనని, గ్రామస్థాయి నుంచే పార్టీని పటిష్టం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, రానున్న స్థానిక ఎంపీటీసీ, జడ్పిటీసీ ఎన్నికల్లో బిజిపి సత్తా చాటాలని సూచించారు. ప్రజా సేవలో నిబద్ధతతో ముందుకు సాగాలని విజయం సాధించిన ప్రజాప్రతినిధులను కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, పార్టీ మండల అద్యక్షుడు నూకం రాజు ముదిరాజ్, వింజమూరి వెంకట్ రెడ్డి, నారాయణ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ దన్నె భాషయ్య, నాయకులు పాండాల జంగయ్య గౌడ్, జనార్దన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు చివిరాల పాండు, మండల ప్రధాన కార్యదర్శి కారింగ్ రాజు గౌడ్, తాళ్లపల్లి గూడ సర్పంచ్ జోగు శంకరయ్య, ఆగపల్లి సర్పంచ్ లకుమల్ల ఉమా, ఉపసర్పంచ్‌లు యాట రమేష్ ముదిరాజ్, బొడ్డుపల్లి నాగరాజు, దండేట్కర్ దుర్గేష్, మైలారం శ్రీను వివిధ గ్రామాల వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను తీర్చడమే ప్రధాన లక్ష్యం

**సర్పంచ్ కొంతం సబితా యుగేందర్ రెడ్డి**



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 04):ప్రజా సమస్యలను తీర్చడమే ప్రధాన ప్రధాన లక్ష్యమని సర్పంచ్ కొంతం సబితా యుగేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని బాచుపల్లిలో బోర్ బావి పూడిక నిండడంతో సర్పంచ్ స్పందించి వెంటనే పరిష్కరించారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని తెలిపారు. సమస్యలేని గ్రామంగా తీర్చిదిద్దడమే మా కర్తవ్యం అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎగిరిశెట్టి నరేష్, వార్డు సభ్యులు ఎగిరిశెట్టి రాజు, దువ్వాసి నరసింహ, చౌలపల్లి కృష్ణ, ఎర్ర మానస, ఇస్తారి అనిత, మద్దెల శాంతమ్మ, మాజీ వార్డు సభ్యులు కర్రె అంజయ్య, దువ్వాసి అంజయ్య గ్రామ పెద్దలు ఇటమోని బాల మల్లేష్ యాదవ్, శ్యామాల జంగయ్య, పెదగాని చెన్నయ్య, కత్తుల శ్రీశైలం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాడ్గులలో ఇంటింటికి సోలార్ విద్యుత్ ఏర్పాటుకు సర్వే ప్రారంభం

★హర్షం వ్యక్తం చేస్తూ సి.ఎం రేవంత్‌రెడ్డికి మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేతల కృతజ్ఞతలు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 04): మాడ్గుల మండల కేంద్రంలో ఇంటింటికి సోలార్ విద్యుత్తు పవర్‌ప్లాంటు ఏర్పాటుచేసేందుకు సర్వే పనులు ప్రారంభమైనట్లు మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, ఉపసర్పంచ్ సూధిని శరత్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని కోదండ వెంకట్‌రెడ్డిలు తెలిపారు. సి.ఎం స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో మాధిరిగా మాడ్గులలో కూడ ఇంటింటికి సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటుచేసేలా చర్యలు చేపట్టాలని ఇటీవలే టిపిసిసి కార్యదర్శి, మాడ్గుల మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కలిసి విన్నపించడంతో వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించడంతో ఇంటింటికి సోలార్ విద్యుత్తు అందించేందుకు సర్వే పనులు ప్రారంభించడం జరిగిందని వారు వివరించారు. ఈమేరకు మాడ్గులలో ఇంటింటికి సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, కృషిచేసిన అభ్యుధయ



భారత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, అభ్యుధయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కాట్ల యాదయ్యగౌడ్, సూధిని శరత్‌రెడ్డి, సూధిని కోదండ వెంకట్‌రెడ్డిలు పేర్కొన్నారు.

## కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని కలిసి...

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన శంకర్ రెడ్డి



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 04): కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, గంగాపురం కిషన్ రెడ్డి ని బీజేపీ రాష్ట్ర నాయకులు కోలన్ శంకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం (బొకే)ను అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు, ఈ భేటీలో మంత్రి జి. కిషన్ రెడ్డి తో మాట్లాడుతూ.., రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా బీజేపీకి అనుకూలమైన ఫలితాలు వచ్చే విధంగా ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు కలసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు బీజేపీ ప్రభావం పెరుగుతోందని, ప్రజల్లో పార్టీపై విశ్వాసం మరింత బలపడుతోందని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటమే బీజేపీ బలమని పేర్కొన్న మంత్రి, కార్యకర్తల కృషితోనే పార్టీ మరింత బలంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఈ భేటీ సానుకూల వాతావరణంలో సాగి, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై నాయకుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతాదని అన్నారు.

## ఘనంగా విద్యారణ్యమ్ 8వ వార్షికోత్సవం - ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు





కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 04):రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం చిప్పలపల్లిలోని విద్యారణ్యమ్ వేద పాఠశాల 8వ వార్షికోత్సవం మాడుగుల శశిభూషణ శర్మ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వేద పారాయణం, కర్రసాము, సూర్య నమస్కారాలు, యోగా ప్రదర్శనలతో పాటు సంస్కృత భాషా ప్రాముఖ్యతను విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు శాంతా బయోటెక్ చైర్మన్, పద్మభూషణ్ కేఐ వరప్రసాద్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎస్ సుబ్రహ్మణ్యం హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.సంస్కృతం నేర్చుకోవడం వల్ల గణితం, హేతుబద్ధమైన ఆలోచనలు మెరుగుపడతాయని ముఖ్య అతిథులు ప్రసంగించారు. వేద విద్యను పునరుద్ధరించడమే లక్ష్యంగా సాగుతున్నట్లు నిర్వాహకులు శశిభూషణ శర్మ తెలిపారు.

ప్రాచీన గురుకుల వ్యవస్థను పునరుద్ధరించడం, వేద విద్యతో పాటు ఇతర కళలలో విద్యార్థులను తీర్చిదిద్దడమే ఈ పాఠశాల లక్ష్యమన్నారు. అంతకుముందు శ్రీఅభినవోదండ విద్యాశేఖరభారతి స్వామిజీ ప్రవచనాలు చేశారు. నూతన సంవత్సర కాలెండర్ ఆవిష్కరణ చేశారు.కార్యక్రమంలో ప్రణీత్ గ్రూప్ ఫౌండర్ నరేంద్ర కామరాజు, క్యాడెన్ట్ టెక్నాలజీ సీఈఓ వంశీరెడ్డి కంచరకుంట్ల,దర్శనం ఛానల్ ఫౌండర్ ఎం. వెంకటరమణశర్మ, జ్యోతిష్యవిద్వాంసులు శంకరమంచి రామకృష్ణశాస్త్రి, వివిధ రంగాలనిష్ణాతులు శైలజారావు, స్వాతి సోమంత్, టి.రాజు, కాలి సుధీర్,ఆర్.నీలకంఠశాస్త్రి, శ్రీనివాస్ రావు, డాక్టర్ రావినూతల శశిధర్,సంతోష్కుమార్ఫనాపాటి తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ సంక్రాంతి సంబురాలు 2026




మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 04)ః మణికొండ మున్సిపల్ 20వ వార్డు మాజీ కౌన్సిలర్ కమ్మ లక్ష్మీ నాగేశ్వరరావు ఆద్వర్యంలో హిమాయత్‌సాగర్ రోడ్డులోని సంధ్య గార్డెన్‌లో ఆదివారం అంగరంగ వైభవంగా మణికొండ సంక్రాంతి సంబరాలు 2026 సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా షాద్‌నగర్ శాసనసభ్యులు కె. శంకరయ్య, జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అఫిషియల్ స్పోక్స్ పర్సన్ రాయపాటి అరుణ, టివి 5 న్యూస్ చానల్ సిఈవో మూర్తి, రాజకీయ విశ్లేషకులు అప్పసాని రాజేశ్, అంకం చౌదరి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతిని జరుపుకొవడానికి పట్టణాలు వదిలి గ్రామాలకు తరలివెళ్లడం తరుచు చూస్తుంటాం కాని సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే రీతిలో ఏర్పాట్లు చేసి గ్రామ వాతావరణాన్ని పట్టణానికి తేవడం అభినందించాల్సిన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 04):జిహెచ్‌ఎంసి జల్ పల్లి కార్గో రోడ్డులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఆదివారం పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జల్ పల్లి కార్గో రోడ్డు బాబా కాంటా సమీపంలో సుమారు 55 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభించిందని, అతను బిక్షాటన చేసే వ్యక్తి అని, అతను హిందువుగా కనిపిస్తున్నాడని పహాడి షరీఫ్ ఎస్సై లక్ష్మణ్ తెలిపారు. అతను తెల్లటి చొక్కా, నీలం రంగు లుంగీ, ఆకుపచ్చ రంగు షర్టు, నలుపు రంగు జర్కిన్ ధరించి ఉన్నాడని తెలిపారు. సంబంధిత వ్యక్తి వివరాల కోసం పహాడీ షరీఫ్ పోలీసులను సంప్రదించాలని ఎస్సై కోరారు.



# విషాదంలో ఉన్న కుటుంబాలకు ఎస్వైఆర్ ఫౌండేషన్ చేయూత

★ మరణించిన వారి కుటుంబాలకు రూ.50 వేల ఆర్థిక సహాయం ★ సామల సందీప్ రెడ్డి





ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 04)ః అనుకోని దుర్ఘటనలతో కుటుంబ పెద్దలను కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఎస్వైఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. సమాజ సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఫౌండేషన్ తరఫున, బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తూ మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తున్నామని సంస్థ ప్రధాన కార్యదర్శి, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సామల సందీప్ రెడ్డి తెలిపారు. జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్, ఘట్‌కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ పరిధిలోని కొర్రెముల గ్రామానికి చెందిన పాతూరి అమృత, బొడ్డు లక్ష్మయ్య, చౌదరిగూడ గ్రామానికి చెందిన యాదమ్మ, నారపల్లి ఎంఎస్ఆర్ నగర్‌కు చెందిన పాండాల సురేష్ గౌడ్, మంకోజు యాదగిరి చారి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాలను పరామర్శించిన సందీప్ రెడ్డి, ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.50,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తి అకస్మాత్తుగా దూరమైతే ఆ కుటుంబం తీవ్ర మానసిక వేదనతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. అలాంటి వేళల్లో అందించే చిన్న సహాయం కూడా పెద్ద భరోసాగా మారుతుందని పేర్కొన్నారు. బాధితుల కన్నీళ్లు తుడిచే సేవే నిజమైన సేవ అని చెబుతూ, పేదలు, అవసరాల్లో ఉన్నవారికి ఎస్వైఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యరుకల దుర్గారాజ్ గౌడ్, కోళ్ల యాదగిరి, రమేష్, సుర్వి శ్రీనివాస్ గౌడ్, స్థానిక నాయకులు, ఎస్వైఆర్ ఫౌండేషన్ సభ్యులు, టీం ఎస్ఎస్ఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల క్రీడా ప్రతిభ

★ జోనల్ స్థాయిలో పదిహేను పోటీలకు పద్నాలుగు బహుమతులు



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి,4): విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచే శ్రీ చైతన్య పాఠశాల, మేడ్చల్ విద్యార్థులు మరోసారి తమ సత్తా చాటారు. ఇటీవల నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని మొత్తం పదిహేను పోటీలకు గాను పద్నాలుగు బహుమతులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణంలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ హ్యాండ్‌బాల్ క్రీడాకారుడు టోటా మోహన్ రావు, రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడాకారుడు రాహుల్ యాదవ్, ప్రేరణాత్మక ప్రసంగకర్త నాగ ప్రసాద్, ఆల్ ఇండియా క్రీడా వనరుల నిపుణుడు రాజశేఖర్, జోనల్ శారీరక విద్య ఉపాధ్యాయుడు హేమంత్ హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ,... విద్యార్థులు సాధించిన విజయాలు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనకు నిదర్శనమని తెలిపారు. చిన్న వయస్సులోనే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకుంటే భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# గ్రామ రూపురేఖలు మారుస్తా

★ ఉద్యోగ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న..సర్పంచ్ యాదవ రెడ్డి



పూడూర్ మేజర్ న్యూస్ ,(జనవరి 4)ః వచ్చే 5ఎండ్లలో గ్రామ రూపురేఖలు మారుస్తానని సర్పంచ్ యాదవ రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని అంగడి చిట్టంపల్లి గ్రామ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలవారు పరిధిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఉద్యోగ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులను ఉద్యోగ ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించడం సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ యాదవ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ పెద్దలు మేధావులు,ఉద్యోగులు, యువజన సంఘాల సభ్యుల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామంలోని పాఠశాలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.యువత,విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు గ్రామంలో నూతన లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు.అన్నదాతకు అండగా ఉంటూ శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయానికి ప్రోత్సాహకం అందజేస్తానని తెలిపారు.గ్రామ అభివృద్ధిలో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య,అష్టావధాని అంజయ్య,గతంలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు బుగ్గారెడ్డి,మనోహరరావు, గిరిధర్ రెడ్డి,రాజలింగం, లక్ష్మీనారాయణ,సాధకల్లి పంచాయతీ కార్యదర్శులు మల్లేశం గౌడ్,నాగయ్య ఉపసర్పంచ్ మమత రిటైర్డ్ అధ్యాపకులు మల్లారెడ్డి, కిష్టయ్య,రాములు యువజన సంఘాల సభ్యులు ప్రవీణ్ కుమార్ విట్టలయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు

జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 04)ః రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో విస్తృత స్థాయిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రధాన కూడళ్ల వద్ద, బస్ స్టాండ్లు, మార్కెట్ ప్రాంతాలలో ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ప్రతి ఒక్క మానవ జీవితం అమూల్యమైనదని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీయవచ్చని తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాలు కేవలం ఒక నెలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రతి రోజు జీవితంలో భాగం కావాలని ఆమె పిలుపునిచ్చారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రమాద బాధితులకు తక్షణమే సహాయం అందించేలా గోల్డెన్ అవర్ ప్రాధాన్యత, సామాన్య ప్రజలు భయపడకుండా సహాయానికి ముందుకు రావాలి అనే అంశాలపై కూడా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రమాదం జరిగితే వెంటనే డైల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ముఖ్యంగా యువత వేగానికి కాకుండా జీవితం విలువకు ప్రాధాన్యత ఇవ్వాలని, తమ కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని కోరారు.“మీ క్షేమమే మా ప్రాధాన్యత” అని పేర్కొంటూ, వికారాబాద్ జిల్లాను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని తెలిపారు.

# పార్టీ కోసం పని చేయడమే సంకల్పం

★ ఎంసీ పల్లి ఉపాధ్యక్షుడిగా గుర్రం బస్వారెడ్డి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 04)ః మూడు చింతలపల్లి (ఎంసీ పల్లి) మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా గుర్రం బస్వారెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎంసీ పల్లి మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అండగా నిలవడం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడమే తన ప్రధాన లక్ష్యమని గుర్రం బస్వారెడ్డి పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

# పేదల ఆరోగ్య భద్రతకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా

★ మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



శామీర్ పేట, మేజర్ న్యూస్ ( జనవరి 04)ః పేదల ఆరోగ్య భద్రతకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇస్తున్నారని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.మూడు చింతల పల్లి మున్సిపాలిటీ లక్ష్మాపూర్ గ్రామానికి చెందినసింగం సక్కు బాయి కి రూ. 60 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడు చింతల పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోస కాయల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బండి జగ న్నాథం, మూడు చింతలపల్లి మాజీ ఉపసర్పంచ్ వంగా వెంకటరమణారెడ్డి, నాయ కులు వంగ భూపాల్ రెడ్డి, జాఫర్, తూము వేణుగోపాలరావు లబ్ధిదారులు పాల్గొ న్నారు.

# సనాతన ధర్మాన్ని కాపాడెందుకు అయ్యప్ప మాలధారణ దీక్ష

★ అన్నదాన ప్రభువు వైద్యం పద్మజరమేష్ కుమార్



మోమిన్ పేట్ మేజర్ న్యూస్ (జనవరి 04)ః అయ్యప్ప స్వాములకు సేవ చేయడం నా పూర్వజన్మ సుకృతమని అన్నదాన ప్రభువు వైద్యం పద్మజ రమేష్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో శ్రీమాణిక్య ప్రభు మందిర్ సన్నిధానంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమమును గురు స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన ప్రభువు మాట్లాడుతూ మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములసంఖ్య రోజురోజుకు పెరుగుతుందని అన్నారు. ప్రతి హిందువు ప్రతి ఇంటికి ఒక రోజు రుఅయ్యప్ప మాల ధారణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం అయ్యప్ప మాల ధారణ అత్యంత అవసరమన్నారు. వచ్చే తరానికి సనాతన ధర్మాన్ని అందించడంలో భాగంగా అయ్యప్ప దీక్ష తీసుకోవడం అత్యంత శుభదాయకమన్నారు. అనంతరం గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించి సుమారుగా 40 కి పైగా అయ్యప్ప స్వాములు సన్నిధానం నుండి శబరిమలై బయలుదేరారు.

# మున్సిపాలిటీల అభివృద్ధి బీజేపీతోనే...

## వచ్చే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకుందాం : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ ( జనవరి 04 ) :మున్సిపాలిటీల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని వచ్చే ఎన్నికలో మున్సిపాలిటీలల్లో మెజార్టీ బీజేపీ అభ్యర్థులను గెలిపించుకుందాం అని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం బీజేపీ ముఖ్య నాయకుల సమావేశంలో బీజేపీ నేతలు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా పార్టీ బలోపేతం, వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై సుధీర్ఘంగా చర్చించారు. అనంతరం శ్రీవర్ధన్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అందె బాబయ్యలు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ సబ్‌కా విశ్వాస్ సబ్‌కా ప్రాయాస్ అనే లక్ష్యంతో పనిచేస్తుందని అన్నారు. ఆటవికంగా ఉన్న త్రిబుల్ తలాక్, కోట్లాది ప్రజల ఆకాంక్ష అయోధ్య రామ మందిర నిర్మాణం, దే శ భద్రతను పెంచే ఎన్‌ఆర్‌సీ లాంటి అనేక చట్టాలు తీసుకొనిరావడంతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమాకి కృషి చేస్తుందని తె లిపారు. గత పదేళ్ళ బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, ఇటీవల రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. కేంద్రం ప్రజభుత్వం ఇచ్చిన నిధులతో గొప్పలు చేప్పుకునే బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు భారీగా గెలవబోతున్నారని, మున్సిపాలిటీలు, మండల, జిల్లా పరిషత్తుల్లో బీజేపీ పాగ వేయబోతుందని అన్నారు. మనమంతా ఐక్యంగా ఉందాం మన అభ్యర్థులను గెలిపించుకుని బీజేపీ సత్తాను చాటుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు విజయ్‌కుమార్, చెంది మహేందర్‌రెడ్డి, ప్యాట అశోక్, వంశీకృష్ణ, మోహన్‌సింగ్, చెట్ల వెంకటేష్, ఋషికేష్, ప్రవీణ్, శ్రీనివాస్, నర్సింహా, మహేష్, శ్రీను, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

## –మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మూడు చెరువుల నీళ్లు తాపాలి : రాష్ట్ర నాయకులు పి.కార్తీక్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 4) ః మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గట్టిగా కొట్లాడి కాంగ్రెస్ పార్టీకి మూడు చెరువుల నీళ్లు తాపాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల వ్యూహారచన, పార్టీ బలోపేతంపై ఆదివారం మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా పి.కార్తీక్‌రెడ్డి హాజరై కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యే కాలె యాదయ్య కాంగ్రెస్ పార్టీకి చేరి ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో తెలియని పరిస్థితిలో చేవెళ్ల ప్రజలు ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయని, మిషన్ భగీరథ నీళ్లు లేక రోడ్లు బాగా లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పిన ఎమ్మెల్యే రెండేళ్లలో ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు తెలపాలన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 18వార్డులో 18కమిటీలు వేయాలని, అన్ని వార్డులకు ఇంచార్జీలను నియమిస్తామన్నారు. అన్ని వార్డుల్లో పర్యటించి పార్టీని అభివృద్ధిపరుస్తామన్నారు. పార్టీ గుర్తులపై ఎన్నికలు వస్తే కాంగ్రెస్ పరిస్థితి ఏంటో తెలుస్తుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కొత్త వారికి అవకాశం కల్పించేలా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక పాలనపై ప్రజలకు తెలపాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ పాలనలో ఏ వ్యాపారం జరగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అన్నిట్లో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, గట్టిగా కొట్లాడి కాంగ్రెస్ పార్టీకి మూడు చెరువుల నీళ్లు తాపాలని సూచించారు. సర్పంచ్ ఎన్నికల్లో చేవెళ్లలో బీఆర్ఎస్‌కు అనుకున్న స్థాయిలో సర్పంచులు గెలవలేరని, మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి నాయకత్వంలో చేవెళ్ల మున్సిపాలిటీ బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, నియోజకవర్గం మాజీ ఇంచార్జీ దేశమల్ల ఆంజనేయులు, పార్టీ మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ సర్పంచులు ఎన్నె జంగారెడ్డి, మల్లారెడ్డి, శేరి శివారెడ్డి, ఊరడి నర్సింలు, నాయకులు గుడుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, బ్యాగరి నర్సింలు, మాల సత్తయ్య, దండు సత్తి, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అబ్దుల్ గని, రాంప్రసాద్, రాఘవేందర్, దర్శన్, వెంకటేష్, మాధవ్‌రెడ్డి, మాణిక్యరెడ్డి, వంగ శ్రీధర్‌రెడ్డి, గోనె కరుణాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# జిల్లాలోనే అత్యధిక స్థానాల్లో తాండూర్‌లో బీసీ సర్పంచుల విజయం

- వారిని సన్మానించడం చాలా గర్వంగా ఉంది
- తాండూర్ నియోజకవర్గ బీసీ సంఘం కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్
- ప్రతి సర్పంచ్ రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకోవాలి
- అడిషనల్ ఎస్పీ జి. మధుసూదన్ రావు
- తాండూర్‌లో 67 మంది బీసీ సర్పంచులకు ఘన సన్మానం



తాండూరు మేజర్ న్యూస్(జనవరి 04)ః తాండూర్ నియోజకవర్గం బీసీ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బీసీ సర్పంచులకు ఘనసన్మాన కార్యక్రమాన్ని తాండూరు పట్టణంలోని ఎంపీటీ హాల్ లో ఆదివారం నాడు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు, తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో తాండూర్, యాలాల్, బషీరాబాద్,పెద్దెముల్ మండలాల నుండి ఎన్నికైన బీసీ సర్పంచులు, ఉప సర్పంచులు,వార్డు మెంబర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ జి.మధుసూదన్ రావు హాజరయ్యారు.అలాగే ప్రముఖ వైద్యులు డాక్టర్ జయప్రసాద్, విద్యావేత్త పర్యట రామకృష్ణ తదితరులు అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా వివిధ కులాల వారీగా ఉన్న బీసీలను ఒక్క తాటిపైకి తీసుకువచ్చి ఇంత పెద్ద కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన బీసీ సంఘం నాయకులను అభినందించారు. రాబోయే రోజుల్లో సర్పంచ్‌లకే కాకుండా జడ్పిటిసి, ఎంపిటిసి, మున్సిపల్ కౌన్సిలర్ స్థానాల్లో కూడా బీసీలు పోటీ చేసి, జనరల్ వార్డుల్లో గెలుపు సాధించాలని ఆకాంక్షించారు.కందుకూరి రాజ్ కుమార్ మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలో కేవలం 20 శాతం సర్పంచ్ స్థానాలు మాత్రమే బీసీలకు రిజర్వ్ అయినప్పటికీ, అదనంగా 26 శాతం బీసీ అభ్యర్థులు జనరల్ స్థానాల్లో గెలవడం వికారాబాద్ జిల్లా మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఒక ఘనతగా నిలిచిందన్నారు.



ముఖ్య అతిథి రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ జి. మధుసూదన్ రావు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ద్వారా సర్పంచులకు ప్రత్యేకమైన హక్కులు కల్పించబడ్డాయని, ప్రతి సర్పంచ్ ఆ హక్కులను పూర్తిగా తెలుసుకుని, గ్రామాభివృద్ధి కోసం సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.తాండూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలను కలిపి మొత్తం 67 మంది బీసీ సర్పంచులు విజయం సాధించారని, వారందరినీ శాలువాలు, మోమెంటోలతో ముఖ్య అతిథులు మరియు బీసీ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు సయ్యద్ సుకుర్, గడ్డం వెంకటేష్, విజయేందర్,కేఎన్ రాజు,అనిత,మంజుల న్యాయవాదులు గోపాల్, దిలీప్ సింగ్,మేజర్ గ్రామపంచాయతీ సర్పంచులు పండరి రాజ్ కుమార్, భార్గవి, బీసీ సంఘం మండలాల అధ్యక్షులు నరేందర్ ,లక్ష్మణ చారి శ్రవణ్ కుమార్, బసంత్ కుమార్,బీసీ సంఘం యువ నాయకులు బసవరాజ్,రాము ముదిరాజ్, పరమేష్ దుబాయ్,వెంకట్,హరి ప్రసాద్,పండు గౌడ్,మహిళా ప్రతినిధులు అనిత,మంజుల నరసమ్మ, జగదీశ్వరి, మధులత, శ్రీనివాస్ చారి, శివ లీల, విజయలక్ష్మి, కుల సంఘాల ప్రతినిధులు రాజు యాదవ్, పరమేష్, నాయి రజక, కృష్ణ, కమలాకర్, అరుణ్ రాజ్, ఏలేటి శ్రీనివాస్, నవీన్, టేలర్ రమేష్, గోపాల్, డాక్టరేట్ నర్సింలు దవులయ్య తదితరులు పాల్గొని సర్పంచ్లను ఘనంగా సన్మానించారు.

## సబితాఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సామేల్‌రాజ్



మహేశ్వరం, మేజర్‌న్యూస్ (జనవరి 4): నూతన సంవత్సర ,బిఆర్‌ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఎన్నికైన సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో తుక్కుగూడ మున్సిపాలిటీ యూత్ అధ్యక్షుడు సామేల్ రాజ్ శుభాకాంక్షలు తెలిపారు.

## పేద కుటుంబానికి భరోసా.. సీఎం రిలీఫ్ ఫండ్

### మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః జీహెచ్ ఎంసీ పూడూర్ కిష్టాపూర్ డివిజన్ పరిధిలోని పి.ఎస్. రాఘ వేంద్రనగర్ కాలనీలో నివసిస్తున్న దేవినూరి మహేష్ కుమారుడు అన్వేష్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కును అందజేశారు. అన్వేష్ ఆర్థిక సమస్యలతో పాటు వైద్య ఖర్చులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ ఉమా నాగరాజు చొరవ తీసుకొని, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి వద్దకు తీసుకెళ్లి సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేయించారు.దరఖాస్తును పరిశీలించిన అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.35 వేల ఆర్థిక సహాయం మంజూరైంది. మంజూరైన చెక్కును ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మరియు మాజీ కౌన్సిలర్ ఉమా నాగరాజు చేతుల మీదుగా అన్వేష్ తండ్రి మహేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాలు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నప్పుడు సీఎం సహాయ నిధి ద్వారా వారికి ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సీఎం సహాయ నిధి పేదలకు వరమని పేర్కొంటూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే మాజీ కౌన్సిలర్ ఉమా నాగరాజు ఎమ్మెల్యే మల్లారెడ్డికి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# సావిత్రిబాయి పూలే జయంతి



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 4): కొడంగల్ మండలంలోని రుద్రారంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి డి.ప్రకాశ్‌రాజ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పాఠశాలలను నిర్మించి విద్యను అందించిన చదువుల తల్లి, సంఘ సంస్కర్త అని కొనియాడారు. మహిళల సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ సందర్భంగా మహిళలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవమ్మ, సావిత్రమ్మ, ఎల్లమ్మ, పద్మమ్మ, బసప్ప, నర్సిములు, ఎల్లప్ప, సతీశ్, నరేందర్, కృష్ణ, నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

# జిల్లెలగూడలో ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 04):జిల్లెలగూడలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడిందిని కొనియాడారు.

అయ్యప్ప భక్తుల నామస్మరణలు, భజనలు, శాస్త్రోక్త పూజా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందిని అన్నారు. ఇరుముడి కార్యక్రమం సందర్భంగా స్వామి మాలధారులు క్రమశిక్షణతో పాల్గొనగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కవిత బాల్ రెడ్డి , శ్రీశైలం, మాజీ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్ , మురళి గౌడ్ , సుభాష్ రెడ్డి , బాలప్ప , పో రెడ్డి మల్ రెడ్డి, చప్పిడి జంగారెడ్డి తదితర ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజల్లో హాజరయ్యారు. కార్యక్రమం ముగింపులో ఆలయ నిర్వాహకులు పలువురు అతిథులకు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇరుముడి కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్తేజాన్ని నింపుతూ విజయవంతంగా ముగిసింది.

# షాద్‌నగర్ పండ్ల వ్యాపారుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్(జనవరి 04): షాద్‌నగర్ నియోజకవర్గ పండ్ల వ్యాపారుల సంఘం 2026సంవత్సరపు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంఘం గౌరవ అధ్యక్షుడు జంగయ్యస్వామి, అధ్యక్షుడు వసీం, ప్రధాన కార్యదర్శి రహమత్, ఉపాధ్యక్షులు మీదిపేట రాజశేఖర్ తదితరులతో కలిసి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పలువురు శాలువాలతో సత్కరించి నూతన సంవత్సరపు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి మాట్లాడుతూ ఐక్యమత్యం ఎంతో బలం అని, సంఘం సూచనలు సలహాలతో వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన పండ్లు అందుబాటులో ఉంచి వ్యాపారంలో అభ్ది పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మీదిపేట రాజశేఖర్, మతీన్, ట్రెజరర్ అష్రఫ్, కార్యదర్శులు మల్లేష్, నుస్రత్‌ఖాన్, సభ్యులు రాజు వాజీద్, భగవాన్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీగిరి వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ కమిటీకి బెజ్జంకి హరిప్రసాద రావు శుభాకాంక్షలు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 04): ఘట్‌కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్ శ్రీగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులుగా మెట్టు బాల్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా టౌన్‌షిప్ అధ్యక్షుడు, పోచారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద రావు నూతన అధ్యక్షుడికి, కమిటీ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరిప్రసాద రావు మాట్లాడుతూ... శ్రీగిరి వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తుల విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోందని, నూతన కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మెట్టు బాల్ రెడ్డి నాయకత్వంలో ఆలయ నిర్వహణ పారదర్శకంగా సాగి, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించబడతాయని పేర్కొన్నారు. అలాగే ఆలయంలో నిత్య పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఉత్సవాల నిర్వహణలో కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. భక్తిభావంతో సేవ చేయడమే నిజమైన ఆలయ సేవగా పేర్కొంటూ, నూతన కమిటీకి తన పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, టౌన్‌షిప్ వాసులు, స్థానిక పెద్దలు, భక్తులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

## నూతన 25 కేవి 2 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

- ఎమ్మెల్యే ప్రత్యేక చోరువతో విద్యుత్ పరిష్కారం అభినందనీయం
- యాలాల సర్పంచ్ శివయ్య, కాంగ్రెస్ రాజేందర్ రెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 03): మండల గ్రామంలో నూతన 25 కేవి 2 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. గ్రామంలో విద్యుత్ లోడ్ తో ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యను పరిష్కరించడానికి,విద్యుత్తు అంతరాయం కలగకుండా ఉండేందుకు ఈ నూతన ట్రాన్స్ఫార్మర్ లను ఆదివారం కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి సర్పంచ్ శివయ్యతో కలిసి ప్రారంభించారు,ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ శోభా రాజు రెడ్డి. ఏఎంసీ డైరెక్టర్ గోనెగారి శ్రీనివాస్.సిపిఎం మండల కార్యదర్శి యు.బుగ్గప్ప,కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య వార్డు సభ్యులు బస్వారాజ్ గౌడ్,బోయిని ఉమేష్,శేఖర్,నాగయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ నాయి, లాలు,అఖిల్,వెంకటేష్ అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు బీసీ సంఘం ఆధ్వర్యంలోనూతనంగా గెలుపొందిన బీసీ సర్పంచులకు ఘనంగా ఆత్మీయ సన్మానం

★ యాలాల బీసీ సంఘం అధ్యక్షులుచెన్నారం లక్ష్మణ చారి




యాలాల మేజర్ న్యూస్ (జనవరి 03): తాండూర్ నియోజకవర్గం బీసీ సంఘం ఆధ్వర్యంలో బీసీ సర్పంచులకు ఘన సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కందుకూరి రాజ్ కుమార్ అధ్యక్షత వహించగా,రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ జి. మధుసూదన్ రావు,ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జయప్రసాద్,విద్యావేత్త రామకృష్ణ యాలాల బీసీ సంఘం అధ్యక్షులుచెన్నారం లక్ష్మణచారి ఆధ్వర్యంలో సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు,ఉప సర్పంచులు,వివిధ కుల సంఘాల ప్రతినిధులు,బీసీ సంఘం నాయకులు,యువ నాయకులు,మహిళా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : ఎస్సై భరత్ రెడ్డి




పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 04): ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఎస్సై భరత్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని మన్నెగూడ చౌరస్తాలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై భరత్ రెడ్డి మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలను నివారించి, ప్రజల ప్రాణాలను కాపాడటం మన అందరి బాధ్యత అని అన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత విద్యపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శీతాకాలం పొగ మంచు పెరగడంతో రోడ్లపై ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. హెల్మెంట్,సీట్ బెల్ట్, వేగ నియంత్రణ పాటించాలని కోరారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య,మాజీ ఎంపిటిసి లక్ష్మణ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ఢీకొన్న వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 03): మండలంలోని చెన్నారం గేటు సమీపంలో గిరిజాపుర్ గ్రామం నుండి తాండూరు వెళుతున్న సమయంలో ఉదయం గిరిజపురు గ్రామానికి చెందిన వై సురేష్ తండ్రి గంగప్ప(30 ) అను వ్యక్తి తన బైకు టీఎస్ 08 ఎఫ్ వై 2759 వాహనం తాండూరు వెళుతుండగా చెన్నారం గేటు సమీపంలో టీజీ 34 టీ 2748 ఆటో డ్రైవరు అతివేగంగా నడుపుకుంటూ సురేష్ ను ఢీకొట్టడంతో రక్త గాయాలు కాగా వారి కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు.

# ఆరోగ్యకరమైన గుండెకు ఫిట్‌నెస్ అవసరం

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : అద్దంలో చూసు కున్నప్పుడు శరీరం అధిక బరువుగా ఉందని అనిపిస్తేఆ సమయంలో అప్రమత్తమవ్వాల్సిన అవసరం ఉంది. స్థూలకాయం కేవలం శరీరాకృతికి సం బంధించిన సమస్య మాత్రమే కాదు ఇది అనేక ప్రమాదకర వ్యాధులకు మూల కారణ మవుతుందని కార్డియాలజిస్టులు హెచ్చరిస్తున్నారు. స్థూలకాయం వల్ల అధిక రక్తపోటు, మధుమేహం, ఇన్సులిన్ నిరోధకత, రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడం (అథెరోస్క్లిరోసిస్) వంటి సమస్యలు తలెత్తుతాయి. ఫలితంగా గుండెపోటు, మెదడు పక్షవాతం వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. ఇటీవలి కాలంలో దేశంలో స్థూలకాయం వేగంగా పెరుగుతోంది. కూర్చునే జీవనశైలి,డెస్క్ ఉద్యోగాలు ,అధిక కాలరీలుకొవ్వుతో కూడిన ఫాస్ట్ ఫుడ్ వినియోగం ఇందుకు ప్రధాన కారణాలు. అమెరికాలో ఫాస్ట్ ఫుడ్ సంస్కృతి ఎలా వ్యాపించిందో భారత్ కూడా అదే దిశగా వెళ్తుండటం ఆందోళన కలిగించే విషయం.ఆహార నియమాలు పాటించాలి: బరువు నియంత్రణలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. భోజనం చేసేటప్పుడు పూర్తిగా కడుపు నిండేలోపేసుమారు 75 శాతం నిండినప్పుడు ఆపేయడం మంచిది. భోజనాన్ని సలాడ్‌తో ప్రారంభిస్తే అవసరమైన విటమిన్లు లభించడమే కాకుండా ప్రధాన భోజనంలో అధిక కాలరీలు తీసుకునే అవకాశం తగ్గుతుంది.

నిత్య వ్యాయామం అవసరం.ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు నడక అలవాటు చేసుకోవాలి. ఆరోగ్య పరమైన సమస్యలు లేనివారు తప్పనిసరిగా ఇది పాటించాలి. ఉదయం నడకకు సమయం లేకపోతే ఇంట్లో ట్రెడ్‌మిల్ ఉపయోగించుకోవచ్చు. అయితే సరైన కుషనింగ్ ఉన్న షూస్ ధరించకపోతే మోకాలు, నడుం సంధుల్లో నొప్పులు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. సంధి సమస్యలు ఉన్నవారు కొద్దికొద్దిగా నడిచి మధ్యలో విశ్రాంతి తీసుకోవాలి.మందులు వైద్యుల సూచనతోనే బరువు తగ్గేందుకు ఆకలిని తగ్గించే, కొవ్వు శోషణను అడ్డుకునే కొన్ని మందులు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి.

# కోలుకోవడమే కీలకం..

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: న్యూరో సర్జరీల అనంతరం చేసే రీహాబిలిటేషన్‌కు అత్యంత ప్రాధాన్యం ఉందని, ఆ విషయంలో ఎప్పటికప్పుడు వస్తున్న సరికొత్త విషయాలను తెలుసుకోవడం ద్వారా ఈ రంగం లో పురోగతి సాధించవచ్చని వక్తలు పేర్కొన్నారు. న్యూరోసర్జరీలు, ఇతర ప్రధాన శస్త్రచికిత్సల అనంతరం రోగులను సాధారణ స్థితికి తీసుకురావడంతో రెండేళ్ల పాటు చేస్తున్న నిరంతర కృషి

# ఘనంగా జాయ్ ఆఫ్ యోగ కాన్వకేషన్ - 2026

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సాధారణ శారీరక వ్యాయామాన్ని మించిన ప్రయోజనాలు యోగాతో ఉండడం వల్లనే పాశ్చాత్య ప్రపంచం కూడా యోగ పట్ల ఆకర్షితులై ఆచరిస్తున్నారని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ అన్నారు. జాయ్ ఆఫ్ యోగ అకాడమీ తన 18వ వార్షికోత్సవం, యోగా టీచర్ ట్రైనింగ్ కోర్స్ కాన్వకేషన్ను మల్కాజ్గిరి లోని ఒక గ్రాండ్ వేడుక బ్యాంక్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఆరోగ్యం మాత్రమే కాదు యోగ వల్ల అందమైన ఆకృతి రక్తపోటు అదుపులో ఉంటుందని అమెరికా కెనడా మొదలగు పాశ్చాత్య దేశాలలో కూడా యోగ కేంద్రాలలో అందరూ క్రమం తప్పకుండా యోగాభ్యాసం చేస్తారని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ అలీ మాట్లాడుతూ నడుము నొప్పి ఆర్థరైటిస్ డయాబెటిక్ బ్లడ్ ప్రెషర్ వంటి దీర్ఘకాలిక నొప్పుల నుండి యోగా ఒక మంచి ఔషధంగా పనిచేస్తుందని వివరించారు.

# వీఆర్‌వన్ ఫౌండేషన్ సేవలు విస్తృతం చేస్తాం

▸▸ ఫౌండేషన్ చైర్మెన్ అజిత వెంకటేశ్వర్ రెడ్డి ▸▸ వీఆర్‌వన్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం : కంబాలపల్లి భాస్కర్ ▸▸ కాగజ్‌ఘట్ గ్రామంలో డప్పుల పంపిణీ




మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 04) : వీఆర్‌వన్ ఫౌండేషన్ సేవలు మండల వ్యాప్తంగా మరింత విస్తృతం చేస్తామని ఫౌండేషన్ చైర్మెన్ అజిత వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఖాగజ్‌ఘట్ గ్రామంలో గ్రామస్థులకు డప్పుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఫౌండేషన్ ద్వారా మండలంలోని పేదలకు, వృద్దులకు, సేవలందించడం పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. పేదలకు అండగా వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

★ వీఆర్‌వన్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం :

★ ప్రజా సంఘాల నాయకులు కంభాలపల్లి భాస్కర్

మండలంలోని వివిధ గ్రామంలో వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రజా సంఘాల నాయకులు కంభాలపల్లి భాస్కర్ అన్నారు. వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్దులకు కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా కంటి అద్దాలను కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో ఉచితంగా ఫిల్టర్ నీరు, వికలాంగులకు బస్సు పాసులు, పేద వారికి వైద్య ఖర్చుల సహాయం, గ్రామాలలో దేవుని గుడి నిర్మాణం, రక్త దాన శిబిరాలు, పేదవారికి ఇంటి నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఫౌండేషన్ చైర్మెన్ అజిత వెంకటేశ్వర్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఫౌండేషన్ సేవలు మండల వ్యాప్తంగా విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిల్పారెడ్డి, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ పంది రమేష్, గ్రామస్థులు వంగల శ్రీకాంత్, శోభ, పసుల రవి, మచ్చ ప్రభాకర్, వంగల ఇబ్రహీం, పరమేష్, శేఖర్, నరసింహ రెడ్డి, సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, మచ్చ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఎమ్‌సి మాజీ చైర్మన్ బికెఆర్‌కు గొడుకొండ్ల సర్పంచ్ సత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 04): తెలంగాణ సాధారణ ఎన్నికల్లో 33 గ్రామపంచాయతిలకు 26 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్‌లు గెలుపొందడంపై ఆనందం వ్యక్తం చేస్తూ మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిని శనివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామ సర్పంచ్ కేశమోని వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మాల్ పట్టణంలోని శిరి ఫంక్షన్‌హాల్లో వారు ఏఎమ్‌సి మాజీ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి కాంగ్రెస్ బలోపేతానికి, పేదల అభ్యున్నతికి చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం కాంగ్రెస్ సర్పంచ్‌గా గెలుపొందిన కేశమోని వెంకటయ్యగౌడ్‌ను ఏఎమ్‌సి మాజీ చైర్మన్ బికెఆర్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, వ్యాపారవేత్త రామ్మోహన్‌గుప్త, గొడుకొండ్ల కాంగ్రెస్ నాయకులు యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అల్మాస్ గూడ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు..?

- ఆరు నెలలుగా పొంగిపొర్లుతున్న మురుగు - ప్రజల సహనానికి పరీక్ష రెండుమూడు రోజుల్లో పరిష్కారం లేకపోతే సర్కిల్ కార్యాలయ ముట్టడి: బీజేపీ హెచ్చరిక



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 04): బడంగ్‌పేట్ సర్కిల్, నాదర్గుల్ డివిజన్ పరిధిలోని అల్మాస్ గూడ అంబేద్కర్ విగ్రహం సమీపంలో గత ఆరు నెలలుగా డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులను శాశ్వత పరిష్కారం ఎప్పుడు అని పలువురు ప్రశ్నిస్తున్నారు...? అల్మాస్ గూడ లో వైయస్సార్ పార్క్, అంబేద్కర్ విగ్రహం ప్రధాన రహదారిపైనే మురుగు నీరు నిలవడంతో చిన్నారులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, కూరగాయల విక్రేతలు ప్రతిరోజూ నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ సమస్యపై గతంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్యాలయంలో పార్టీలకు అతీతంగా అనేక కాలనీల ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం కనిపించకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. గతంలో పర్యటించిన కమిషనర్, ఇతర అధికారులు ఒకటిరెండు రోజుల టెంపరరీ సొల్యూషన్‌తో సరిపెట్టుకుని వెళ్లారే తప్ప, సమస్య మూలాన్ని పరిష్కరించడంలో విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి ఘాటుగా స్పందించారు. ఇది అధికారుల వైఫల్యమా...? లేక ప్రజా సమస్యలపై నిర్లక్ష్యమా...? నిజంగా పరిష్కరించాలనే చిత్తశుద్ధి ఉంటే ఇన్ని రోజులు పడేవి కావు అని అన్నారు. మున్సిపల్‌అధికారులు వస్తారుచూస్తారువెళ్తారు తప్ప సమస్య తీరడం లేదు" అని విమర్శించారు. రెండుమూడు రోజుల్లో శాశ్వత పరిష్కారం చేపట్టకపోతే, బీజేపీ ఆధ్వర్యంలో చుట్టుపక్కల అన్ని కాలనీల సహకారంతో జిహెచ్‌ఎంసి శంషాబాద్ జోనల్, బి ఎం సి సర్కిల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజల



ఆరోగ్యం, భద్రతతో ముడిపడిన ఈ సమస్యపై అధికారులు వెంటనే స్పందించి కాంక్రీట్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల సహనం హద్దులు దాటుతున్న వేళ, అల్మాస్ గూడ డ్రైనేజీ సమస్యకు తక్షణ శాశ్వత పరిష్కారం ఎప్పుడు వస్తుందన్న ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

# ఇరుముడికట్టు శబరిమలైకి

★మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి

శబరిమలై కి బయలుదేరిన 101మంది స్వాములు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 05); శబరిమలైకి వెళ్లే అయ్యప్ప స్వాములు అయ్యప్ప మాల ధరించి 41 రోజులు కఠినమైన దీక్షతో ఉండి,ఇరుముడి కట్టుకొని శరను ఘోషతో శబరిమలై యాత్రకు బయలుదేరుతారు. మామిడిపల్లి శ్రీ బాల మణికంఠ అయ్యప్ప దేవాలయ సన్నిధిలో దీక్ష చేపట్టిన 101 మంది అయ్యప్ప స్వాములు ఆదివారం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మద్ది జగదీశ్వర్ రెడ్డి గురు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్రకు బయలుదేరారు. దేవాలయం నుండి అయ్యప్ప స్వాములు ఆదివారం ఉదయం 8:30 నుండి అయ్యప్ప స్వామికి పూజలు ప్రారంభించి, అయ్యప్ప స్వామి భక్తి పాటలు ఆలకిస్తూ ఇరుముడి కట్టుకొని, మామిడిపల్లిలో వెలసిన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి యాత్రకు బయలుదేరారు. మామిడిపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి భక్తులు శబరిమలై కి వెళ్తున్న వేల భక్తి పాటలతో ఆధ్యాత్మికత వాతావరణంతో స్వామియే శరణం అయ్యప్ప అంటూ ఆ ప్రాంతం మారు మ్రోగింది. ఎంతో పవిత్రంగా 41 రోజులు దీక్ష చేసిన అయ్యప్ప స్వాములు, అంత పవిత్రంగా ఇరుముడి కట్టి శబరిమలై అయ్యప్ప స్వామి యాత్రకు బయలుదేరారు. అనంతరం ఆలయ సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి మద్ది జగదీశ్వర్ రెడ్డి, ఎడ్ల కృష్ణారెడ్డి, బాలాజీ ఆలయ మాజీ చైర్మన్ గోపాల్ యాదవ్, బాలాజీ ఆలయ చైర్మన్ కళ్లెం నరేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు యాతం పవన్ కుమార్ యాదవ్, సుక్క శివకుమార్, గురుస్వాములు జగన్ మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాయకులు నిమ్మల నరేందర్ గౌడ్, లాల్ సతీష్ గౌడ్, కె నందీశ్వర్, ఎడ్ల వాసుదేవరెడ్డి, పేరమోని నరేష్ యాదవ్,గుర్జని గణేష్ గౌడ్, గుర్జని సుమన్ గౌడ్, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.



# మాజీ కార్పొరేటర్ కవిత రామిరెడ్డిని కలసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు : వాస్తవ్యులు



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 04): కాలనివాసులకు కాలనీకి చెందిన ప్రతినిధులు మాజీ కార్పొరేటర్ రామిడి కవిత రామ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి, ప్రజా అవసరాలపై స్నేహపూర్వకంగా చర్చ జరగింది. ఈ భేటీలో జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి కాలనీకి సంబంధించిన ముఖ్య సమస్యలు,
అవసరాలను మాజీ కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. రహదారులు, డ్రైనేజీ, శుభ్రత, మౌలిక వసతులపై వివరంగా తెలియజేయగా, వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కవిత రామిరెడ్డి కాల నివాసులకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ రెసిడెంట్స్ వెంకట రెడ్డి, నరసింహ రెడ్డి, మహేందర్, రవీందర్, అలాగే ఎంఈఓ తమ అభిప్రాయాలు వెల్లడించారు... కాలనీ అభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని ఈ సందర్భంగా నాయకులు, నివాసితులు అభిప్రాయపడ్డారు. ఈ భేటీ సానుకూల వాతావరణంలో సాగి, కలనివాసం కాలనీ అభివృద్ధికి కొత్త ఉత్సాహాన్ని రావాలని కోరారు.